# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

# NATIONAL SERVICE SCHEME

▪ **Join hands, Let's make a difference!!**

***Voter ID card is not just meant to vote***
***but recognition as an Indian citizen***










***Dr K.Srinivasulu, Program officer, MITS NSS Unit***

Indeed, it is a duty bound responsibility of every citizen of India to acknowledge and share the efforts and initiatives being taken up from time to time by both the Election Commission of India and A.P. State Election Commission in order to get the enrollment of youth (students) as voters and enhance their participation in the democratic electoral process. As part of the noble mission of A.P. State Election Commission to strengthen the quality of Indian democracy and enabling to elect the good governance in general and MOU of J.N.T.University, Anantapuram with former for the said purpose in particular, we the MITS-NSS Unit had undertaken a special voter enrollment drive both in college campus and Madanapalle town during 19th to 23rd December, 2013 with all the arrangements made by the college.

## Press Release

### ANDHRAPRABHA 22-12-013

#### ఓటు హక్కు ఎంతో విలువైంది



కురబలకోట, న్యూస్‌లైన్: ఓటుతో మంచి పాలకులను ఎన్నుకునే అవకాశముంటుందని కురబలకోట తహశీల్దారు రామయ్య అన్నారు. గురువారం మండలంలోని అంగళ్లు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మూడు రోజుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు పొందాలన్నారు. ఈనెల 23వ తేదీతో గడువు ముగుస్తుందని, ఈ లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ, తులసీరాంనాయుడు, ఆర్‌వి రెడ్డెప్ప, వీఆర్‌వో ఉంగరాల సుబ్బారావు, ప్రతిభ, శ్రీకాంత్, చెన్నకేశవరెడ్డి, ప్రదీప్, మారుతీ ప్రసాద్, దినేష్, సురేష్, హేమంత్, కే. శ్రీనివాసులు పాల్గొన్నారు.

### VAARTA 20-12-2013

#### ప్రతి విద్యార్థి ఓటరు నమోదు చేసుకోండి

కురబలకోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : సమాజం ప్రక్షాళనకు ఓటుహక్కు ఆయుధంలా ఉపయోగించుకునేందుకు 18సంవత్సరాలు నిండిన విద్యార్థులు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కురబలకోట తహశీల్దార్ రామయ్య అన్నారు. గురువారం మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామయ్య మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యత, ఓటరు కార్డు ఆవశ్యకతను గురించి ఆయన తెలియజేశారు. విద్యార్థులకు కళాశాలలోని నమోదు చేసుకునేందుకు వీలుగా సౌకర్యం కల్పించాలన్నారు. విద్యార్థులు పాస్‌పోర్టు సైజ్ ఫోటో, టీసీ నకలు ఇస్తే వెంటనే నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం ఈనెల 19, 20, 21 వరకు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ, డాక్టర్ హెచ్‌ఓడీలు టిఆర్ తులసీరామ్‌నాయుడు, ప్రతిభ, నరసింహులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్, పిఆర్‌ఒ మారుతిప్రసాద్, కురబలకోట, అంగళ్లు ఆర్ఐలు రెడ్డెప్ప, రాజేష్, విఆర్‌ఓలు సుబ్బారావు, రెడ్డిశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.



### SAKSHI 20-12-2013

#### ఓటు హక్కు ఎంతో విలువైంది



కురబలకోట, న్యూస్‌లైన్: ఓటుతో మంచి పాలకులను ఎన్నుకునే అవకాశముంటుందని కురబలకోట తహశీల్దారు రామయ్య అన్నారు. గురువారం మండలంలోని అంగళ్లు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మూడు రోజుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు పొందాలన్నారు. ఈనెల 23వ తేదీతో గడువు ముగుస్తుందని, ఈ లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ, తులసీరాంనాయుడు, ఆర్‌వి రెడ్డెప్ప, వీఆర్‌వో ఉంగరాల సుబ్బారావు, ప్రతిభ, శ్రీకాంత్, చెన్నకేశవరెడ్డి, ప్రదీప్, మారుతీ ప్రసాద్, దినేష్, సురేష్, హేమంత్, కే. శ్రీనివాసులు పాల్గొన్నారు.

### PRAJASAKTHI 20-12-2013



ఓటు విలువ తెలుసుకోండి...

#### ఓటరుగా నమోదు చేసుకోండి: మిట్స్

కురబలకోట: రాష్ట్రంలోని యువత ఓటరుగా నమోదు చేయించడానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్, జెఎన్‌టియు అనంతపురం మధ్య జరిగిన అవగాహన ఒప్పందంలో భాగంగా గురువారం కురబలకోట మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని మిట్స్ జాతీయ సేవా విభాగం, ఎన్ఎస్ఎస్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది, ప్రజలు ఓటరుగా నమోదు చేసుకోవడానికి వీలుగా గురువారం ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల తహశీల్దారు రామయ్య, వైస్ ప్రిన్సిపల్ హంసమ్మలు ఓటు ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ఈ నమోదు కార్యక్రమాన్ని శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తామన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిస్తామని ఓటరుగా నమోదు చేసుకునే వారు కేవలం ఒక కలర్ పాస్ పోర్టు సైజ్ ఫోటోను తెచ్చుకుంటే సరిపోతుందన్నారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసీరామ్‌నాయుడు, ప్రదీప్, ప్రతిభ, శ్రీకాంత్, మారుతీ ప్రసాద్, [illegible] పాల్గొన్నారు.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

## ANDHRAPRABHA 20-12-2013

# ఓటు విలువ తెలుసుకోండి

**మదనపల్లె రూరల్ డిసెంబర్ 19 (ఐఎన్ఎన్)** యువకులు ఓటు విలువను తెలుసుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జెఎన్‌టియు అనంతపురం వారి మధ్య జరిగిన అవగాహన ఒప్పందంలో భాగంగా మిట్స్ జాతీయ సేవా విభాగం, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది, గ్రామ ప్రజలు ఓటరుగా నమోదు చేసుకోవడానికి వీలుగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు మిట్స్ కళాశాల వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 19,20,21 తేదీల వరకు ఉదయం 9 గంటల నుండీ సాయంత్రం ఐదు గంటల దాకా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గురువారం కురబలకోట తహశీల్దార్ రామయ్య, మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ హంపమ్మలు ప్రారంభించారు. ఓటునమోదు చేసుకోదలచిన వారు కేవలం ఒక పాస్‌పోర్టు ఫోటోను తీసుకొని వచ్చి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఆర్. తులసీరామ్ నాయుడు, డాక్టర్ ప్రదీప్, ప్రతిభ, చెన్నకేశవరెడ్డి, శ్రీకాంత్, పిఆర్ఓ మారుతీ ప్రసాద్, దినేష్, సురేష్, హేమంత్, నరసింహులు మరియు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటు నమోదు చేసుకుంటున్న విద్యార్థులు

## EENADU 20-12-2013

# యువతే దేశానికి భవిత



పాఠం-6ను పూరించి ఓటరుగా నమోదు చేసుకుంటున్న యువతులు

**కురబలకోట, న్యూస్‌టుడే:** యువతే దేశానికి భవిత దరువుతున్న యువతీ యువకులు ... అంటే ... జానికి ... తహశీల్దారు ఎం రామయ్య వెల్లడించారు. గురువారం మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కురబలకోట తహసీల్దారు రామయ్య మాట్లాడుతూ ఓటరు నమోదుపై 18 సంవత్సరాలు నిండిన యువత ఆశించిన స్థాయిలో ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ... నియోజకవర్గంలో ఓటుహక్కుకు అర్హులైన యువతీ యువకులు మూడువేలకు పైగా ఉన్నట్లు వెల్లడించారు. కనీసం ... సగమైనా నమోదుకాకపోవడం విచారకర మన్నారు. నిరక్షరాస్యుల కన్నా విద్యావంతుల్లో చైతన్యం ఎక్కువ వచ్చినప్పుడే అవినీతి రహిత సమాజ స్థాపనకు పునాది పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో యువత ముందుండాలని యువకులే భావిభారత నిర్మాతలని అభిప్రాయపడ్డారు. నైతిక విలువలు, ప్రజాహిత రాజకీయాలు, ఆరోగ్యకరమైన పోటీతత్వం ఉన్నప్పుడే సమాజం అన్నివిధాలా పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ఢిల్లీ తరహాలో అవినీతి రహిత నాయకుల్ని ఎన్నుకునేందుకు యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫారం-6ను పూరించి ఆన్‌లైన్ విధానం ద్వారాను ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని అందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రెడ్డప్ప, మిట్స్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హంపమ్మ, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కె శ్రీనివాసులు, డాక్టర్ తులసీరాంనాయుడు, డాక్టర్ ప్రదీప్, ప్రతిభ, చెన్నకేశవరెడ్డి, పీఆర్ఓ మారుతిప్రసాద్, సురేష్, హేమంత్, నరసింహులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





ఓటరు నమోదుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దారు రామయ్య

## VISALANDHRA 20-12-2013

# ఓటు విలువ తెలుసుకోండి-తాహాశీల్దార్ రామయ్య

మదనపల్లె (వి.వి) : ప్రతి పౌరుడు ఓటు విలువ తెలుసుకొని ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని కురబలకోట మండల తాహాశీల్దార్ రామయ్య సూచించారు. గురువారం కురబలకోట మండలం, అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం జరిగింది. జె.ఎన్.టి.యు అనంతపురం, రాష్ట్ర ఎన్నికల సంఘం, మరియు మిట్స్ జాతీయ సేవా విభాగంల సంయుక్త ఆధ్వర్యంలో ఓటు విలువ నమోదుపై ప్రత్యేక కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి మండల తాహాశీల్దార్ రామయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ తదితరులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత దాని ఆవశ్యకతను గురించి కూలంకశంగా వివరించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు విలువను గ్రహించి తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 23వ తేదీ వరకు ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి ఎన్నికల సంఘం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు, ప్రజలు ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి 19, 20, 21వ తేదీల వరకు ఉదయం 9నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసీరామ్ నాయుడు, ప్రదీప్, ప్రతిభ, చెన్నకేశవరెడ్డి, శ్రీకాంత్, పి.ఆర్.ఓ మారుతిప్రసాద్, దినేష్, సురేష్, హేమంత్, నరసింహులు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## SURYA 20-12-2013

ఓటు విలువ తెలుసుకోండి...

# ఓటరుగా నమోదు చేసుకోండి

కురబలకోట తహశీల్దార్ రామయ్య

కురబలకోట, మేజర్‌న్యూస్- రాష్ట్రంలోని యువత ఓటు విలువ తెలుసుకొని, ఓటరుగా నమోదు చేసుకోవాలని కురబలకోట తహశీల్దార్ రామయ్య కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు అనంతపురం జెఎన్‌టియు మధ్య జరిగిన అవగాహన ఒప్పందంలో భాగంగా మిట్స్ కళాశాల జాతీయ సేవా విభాగం విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది మిట్స్ కళాశాలలో గ్రామీణ ప్రజల ఓటరుగా నమోదు చేసుకోవడానికి వీలుగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నెల 19వ తేదీ నుండి 21 తేదీ వరకు నిర్వహించనున్నట్లు మిట్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ జి. హంపమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కురబలకోట తహశీల్దార్ రామయ్య పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామయ్య మాట్లాడుతూ కేవలం ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో వచ్చి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. తులసిరామ్ నాయుడు, డాక్టర్ ప్రదీప్, ప్రతిభ, చెన్నకేశవరెడ్డి, శ్రీకాంత్, పిఆర్ఓ మారుతి ప్రసాద్, దినేష్, సురేష్, హేమంత్, నరసింహులు, మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పాల్గొన్నారు.





ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తహశీల్దార్ రామయ్య

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

SAKSHI 22-12-2013

## ఓటర్లుగా నమోదు చేసుకోండి

మదనపల్లిఅర్బన్, న్యూస్‌లైన్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వాస్పత్రి మెడికల్ సూప రింటెండెంట్ డాక్టర్ పాల్ రవికుమార్ కోరారు. శనివారం స్థానిక రెడ్డెప్పనాయుడు కాలనీలో మిట్స్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ సూప రింటెండెంట్ మాట్లాడుతూ, మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. జేపీసీ చైర్మెన్ టీవీ.రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడారు. మిట్స్ కళాశాల సిబ్బంది రవికుమార్, ఎన్జీవో జేపీసీ నాయకులు గోవిందు యాదవ్, అమీరుద్దీన్ పాల్గొన్నారు.

EENADU 22-12-2013



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ పాల్‌రవికుమార్



ఓటు నమోదు చేసుకుంటున్న మిట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## ఓట్లపై యువత చైతన్య వంతులు కావాలి

మదనపల్లె(విద్యావిభాగం), న్యూస్‌టుడే: [illegible]

ANDHRAJYOTHY 20-12-2013

## అవినీతిరహిత సమాజం యువత వల్లే సాధ్యం



ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ రామయ్య

**కురబలకోట:** అవినీతి రహిత సమాజస్థాపనకు యువత పాటుపడాలని మండల తహసీల్దార్ రామయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ఓటుహక్కును నమోదు చేయించుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, దీంతో అనర్హులు నాయకులుగా ఎన్నికై దేశాభివృద్ధికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, దీనిని పౌరునిగా ప్రతిఒక్కరూ నమోదు చేయించుకుని న్యాయం చేయాలన్నారు. మంచి నాయకులను ఎన్నుకోవడంతో సమర్థవంతమైన పాలన, మెరుగైన సమాజ స్థాపనకు ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి భావిభారత నిర్మాణానికి ఓటు హక్కు నమోదు చేయించుకుని దేశాభివృద్ధిలో తమవంతు పాలుపంచుకోవాలని కోరారు.